ఈనాడు
epaper.eenadu.net

# ఎన్నికలయ్యాక ప్రభుత్వానికి మెట్రో-2 డీపీఆర్

ఈనాడు, హైదరాబాద్, న్యూస్‌టుడే, అమీర్‌పేట: హైదరాబాద్‌లో మెట్రోరైలు రెండోదశ విస్తరణకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక(డీపీఆర్)ను ఎన్నికలయ్యాక ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. మంత్రిమండలి ఆమోదం అనంతరం కేంద్రానికి పంపి అనుమతి రాగానే పనులు చేపడుతామన్నారు. మూసీ సుందరీకరణ, మెట్రో రెండో దశపై సీఎం రేవంత్‌రెడ్డి చాలా ఆసక్తి చూపిస్తున్నారన్నారు. హైదరాబాద్ మెట్రో 50 కోట్ల ప్రయాణికుల మైలురాయిని చేరుకున్న సందర్భంగా అమీర్‌పేట మెట్రో రైలు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన గ్రీన్ మైల్స్ లాయల్టీ క్లబ్‌ను ఆవిష్కరించారు. గత ఫిబ్రవరికే(ఆరేళ్లలో) 50 కోట్ల మైలురాయిని చేరుకోగా ప్రస్తుతం 54 కోట్లకు చేరిందని ఆయన తెలిపారు. మరో ఎనిమిదేళ్లలో దేశంలో 3 వేల కి.మీ.కు మెట్రో మార్గం విస్తరిస్తుందని ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రోరైలు ఎండీ కేవీబీరెడ్డి అన్నారు. నిత్యం ప్రయాణించే వారిని ప్రోత్సహించడం, కొత్తవారిని మెట్రోకి రప్పించడమే గ్రీన్ మైల్స్ లాయల్టీ క్లబ్ ముఖ్య ఉద్దేశమని ఎల్అండ్ టీ హైదరాబాద్ మెట్రో చీఫ్ స్ట్రాటజిక్ అధికారి మురళీ వరద రాజన్ అన్నారు. గ్రీన్ మైల్స్ లాయల్టీ కింద 50కోట్ల ప్రయాణికురాలు రాజశ్రీకి ఏసీని బహూకరించారు. డ్రాలో గెలుపొందిన మరికొందరికి రూ.10వేల ఓచర్లను అందజేశారు. మెట్రో ప్రస్థానంపై శాండ్ ఆర్టిస్ట్ కాంత్ ప్రదర్శన ఆకట్టుకుంది.




50 కోట్ల ప్రయాణికురాలైన రాజశ్రీకి రివార్డు అందజేస్తున్న మెట్రో ఎండీలు కేవీబీరెడ్డి, ఎన్వీఎస్‌రెడ్డి

Date : 04/05/2024 EditionName : GREATER HYDERABAD PageNo :